## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 83 సోమవారం, అక్టోబర్ 21, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు


**వాయిదా కోసం అభ్యర్థులు,నిరుద్యోగుల డిమాండ్.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

- తమకు అన్యాయం జరుగుతుందంటూ మళ్లీ రోడ్డెక్కిన అభ్యర్థులు
- అభ్యర్థులకు బాసటగా ప్రతిపక్షాలు.. వాయిదా వేస్తే నష్టమేంటనే ప్రశ్నలు
- అన్యాయం జరగకపోతే ఆందోళనలను ఎందుకు అణచివేస్తున్నారన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- భేషజాలకు పోకుండా వాయిదా వేయాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ డిమాండ్
- ఎవరికి నష్టం జరగదని టీపీసీసీ చీఫ్‌గా భరోసా ఇస్తున్నానన్న మహేశ్‌గౌడ్
- పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ
- పరీక్షల వాయిదాపై పిటిషన్‌ను నేడు విచారించనున్న సుప్రీంకోర్టు

హైదరాబాద్: .. గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల విషయంలో ఇరుపక్షాలు పట్టువీడని పరిస్థితి. పరీక్షలను వాయిదా వేయాల్సిందేనంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు ఓ వైపు ఆందోళనలను కొనసాగిస్తుండగానే.. మరోవైపు పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసేసింది. జీవో 29 కారణంగా రిజర్వుడ్ కేటగిరీల వారికి నష్టం జరుగుతుందని అభ్యర్థులు మొత్తుకుంటుంటే.. అలాంటిదేమీ లేదంటూ ప్రభుత్వం ముందుకెళుతోంది. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేయాల్సిందేనంటూ ఆదివారం నిరుద్యోగులు, అభ్యర్థులు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో బైఠాయించినా..

2లో





## సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి

- జీవో 317పై సీఎంకు తుది నివేదిక ఇచ్చిన మంత్రివర్గ ఉపసంఘం
- స్థానికత ఆధారంగా ఉద్యోగుల కేటాయింపుపై కీలక సూచనలు
- స్పౌజ్, మ్యూచువల్, అనారోగ్య సమస్యల కేటగిరీ దరఖాస్తులకు త్వరలో మోక్షం!

హైదరాబాద్: రాష్ట్రంలో నూతన జోనల్ విధానం మేరకు ఉద్యోగుల కేటాయింపులపై వచ్చిన వినతుల పరిష్కారానికి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం పరిశీలన పూర్తయింది.

2లో



## ఇందిరమ్మ ఇళ్ల అర్హులను తేల్చనున్న యాప్

- ఇప్పటికే ప్రధానమంత్రిఆవాస్ యోజనకు ఉపయోగిస్తున్న కేంద్రం
- ఆ యాప్‌నే వినియోగించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- పట్టణ ప్రాంత లబ్దిదారుల ఎంపికకు మరో యాప్

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తుదారుల్లో ఎవరు అర్హులు..ఎవరు కాదు అన్న విషయాన్ని ఓ యాప్ తేల్చనుంది. అర్హత ఉంటే దరఖాస్తు ప్రాసెస్ ముందుకు సాగుతుంది..లేకుంటే డిలీట్ అవుతుంది. రాష్ట్ర అధికారులు ఈ యాప్ ఆధారంగా త్వరలో సర్వే ప్రారంభించబోతున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ కాదు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు దీన్ని

2లో




## నయా చాంప్ న్యూజిలాండ్

- తొలిసారి టీ20 ప్రపంచకప్ కైవసం
- ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం
- అమెలియా ఆల్‌రౌండ్ ప్రదర్శన



2లో

## ఫోర్ బ్రదర్స్ కోసమే ఫ్యూచర్‌సిటీ

- సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబంపై కేటీఆర్ ధ్వజం
- వారి 'రియల్'వ్యాపారం కోసమే ఈ ఎత్తుగడ
- ఫార్మా సిటీ రద్దు చేస్తే రైతుల భూములు తిరిగివ్వాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన నలుగురు సోదరుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫ్యూచర్ సిటీ నాటకం ఆడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రీన్ ఫార్మా ఏర్పాటు కోసం 14 వేల ఎకరాలు సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా సిటీ రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి

## ఇదేమి రాజ్యం బాబూ?

### చంద్రబాబును నిలదీసిన వైఎస్ జగన్

- శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి సర్కారు దారుణ వైఫల్యం
- బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకపోతున్నారు
- రాష్ట్రంలో రోజూ ఏదో ఒకచోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు
- ఒక పాలకుడు ఉన్నాడని ప్రజలు ధైర్యంగా ఉండాల్సిందిపోయి నిరంతరం భయపడే స్థాయికి తీసుకెళ్లారు
- మా పథకాలను, కార్యక్రమాలను ఎత్తివేస్తూ రాష్ట్రం, ప్రజల మీద బాబు కక్ష సాధింపు
- బాలికలు, మహిళల భద్రతకు పూర్తి భరోసానిస్తూ దిశ యాప్ తెచ్చి 31,607 మందికి రక్షణ కల్పించాం



అమరావతి: వైఎస్సార్ కడప జిల్లా బద్వేల్‌లో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి నిప్పంటించి ప్రాణాలు తీసిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఇదేమి రాజ్యం చంద్రబాబూ..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ కరువైందని, అరాచక శక్తుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా జగన్ కూటమి ప్రభుత్వాన్ని ఆదివారం కడిగిపారేశారు.

# సమీక్షలు పూర్తి.. నిర్ణయమే తరువాయి



(మొదటి పేజీ తరువాయి)

వినతులపై పలుమార్లు సమీక్షలు నిర్వహించడంతో పాటు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి సూచనలు పరిగణనలోకి తీసుకుని రూపొందించిన నివేదికను ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పించింది. రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగుల కేటాయింపులు జరిపేందుకు జీవో 317ను తీసుకొచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలు ఉద్యోగుల కేటాయింపులు జరిపాయి. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగులను జీవో 317 ప్రకారం కేటాయించారు. అయితే స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు జరపడంతో తీవ్రంగా నష్టపోయామనే భావనతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు న్యాయపోరాటానికి దిగారు. దీంతో గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో జీవో 317 బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. తర్వాత అధికారంలోకి రావడంతో దీనిపై ప్రత్యేకంగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ప్రభుత్వ శాఖలతో పలుమార్లు సమావేశమైంది. అదేవిధంగా ప్రత్యేక వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించింది. వాటిని ఆయా శాఖలకు పంపడంతో పాటు, సమస్యాత్మకంగా లేని వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపట్టింది. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సినవి, కొన్ని ఇతర స్థాయిలోనివి మినహా మిగిలిన దరఖాస్తులను ఇప్పటికే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో నివేదిక ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు వివిధ వర్గాల నుంచి సేకరించిన అభిప్రాయాలతో రూపొందించిన నివేదికను దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు.. ముఖ్యమంత్రికి సమర్పించారు.

**ఆ మూడు కేటగిరీలకు ఉపశమనం!**

ముడు కేటగిరీల్లోని ఉద్యోగులకు సత్వర ఉపశమనం కల్పించాలని కమిటీ ప్రభుత్వానికి సూచించినట్లు తెలిసింది. స్పౌజ్, పరస్పరం (మ్యూచువల్), అనారోగ్య సమస్యల కేటగిరీలకు సంబంధించినవి దాదాపు 4 వేల వరకు దరఖాస్తులు ఉండగా.. వాటన్నింటినీ పరిష్కరించాలని సూచించినట్లు తెలిసింది. ఈ క్రమంలో వారం, పదిరోజుల్లో ఈ మూడు కేటగిరీల వారికి ఉపశమనం లభించనుంది. ఇక స్థానికత విషయంలో పలు అభ్యంతరాలు వచ్చాయి. అయితే కొత్త జిల్లాల నేపథ్యంలో జరిగిన మార్పులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వారి స్థానికతను కూడా నిర్ధారించాలని సూచించినట్లు తెలిసింది. మిగిలిన కేటగిరీలకు సంబంధించి పలు సూచనలు కూడా చేసినట్లు సమాచారం. వెబ్‌పోర్టల్‌కు వచ్చిన దరఖాస్తులన్నీ సంబంధిత ప్రభుత్వ శాఖలకు అందగా.. వాటిని ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికే పరిశీలించి కేటగిరీల వారీగా విభజించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. కాగా ఈ నెల 26న జరిగే కేబినెట్ భేటీలో ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# గ్రూప్-1 మెయిన్స్‌పై పట్టువీడని సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించినా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. కనీసం అభ్యర్థులు ప్రెస్‌మీట్ పెట్టి తమ ఆవేదన చెప్పుకొనేందుకు కూడా అనుమతించలేదు.

**ప్రతిపక్షాల మద్దతుతో..**

ఆందోళన తెలుపుతున్న అభ్యర్థులు, నిరుద్యోగులకు ప్రతిపక్షాలు బాసటగా నిలిచాయి. గ్రూప్%-%1 పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమిటని బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు ప్రశ్నించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ నిరుద్యోగ యువతకు చెప్పిందేమిటి? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పుడు చేస్తోందేమిటని నిలదీశారు. ఇక బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ కూడా ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోవడం ఎందుకని, పరీక్షలను వాయిదా వేసి తప్పులను సరిదిద్దితే వచ్చిన నష్టమేంటని నిలదీశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. మెయిన్స్‌కు అభ్యర్థుల ఎంపికలో ఏ ఒక్క వర్గానికీ నష్టం జరగలేదని, భవిష్యత్తులోనూ నష్టం జరగకుండా చూస్తానని టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో భరోసా ఇస్తున్నానని ప్రకటించారు. ఇక నిరుద్యోగుల ఆందోళనలను పట్టించుకోకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సోమవారం నుంచి గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. అభ్యర్థుల ఆందోళనల నేపథ్యంలో.. పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకంటూ పరీక్షా కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**నేడు సుప్రీంకోర్టులో విచారణ**

గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ నిరుద్యోగులు, అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. అటు విద్యార్థుల ఆందోళన, ఇటు రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల మధ్య.. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

# నయా చాంప్ న్యూజిలాండ్




అక్టోబర్ 20, 2024..న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో మరుపురాని రోజు. ఓవైపు పురుషుల జట్టు 36 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో భారత్‌పై టెస్టుల్లో చారిత్రక విజయం సాధిస్తే..మరోవైపు తామేం తక్కువ కాదన్నట్లు మహిళలు కొత్త చరిత్ర లిఖించారు. ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని ఎట్టకేలకు ఒడిసిపట్టుకున్నారు. మెగాటోర్నీకి ముందు వరుస పరాజయాలతో కనీసం లీగ్ దశనైనా దాటుతుందా అన్న అంచనాలను తలక్రిందులు చేస్తూ పొట్టి ప్రపంచకప్‌లో నయా చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ఫైనల్లో నిరుటి రన్నరప్ దక్షిణాఫ్రికాను మట్టికరిపిస్తూ కివీస్ తొలిసారి ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడింది. అమెలియా కెర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కివీస్ చారిత్రక విజయంలో కీలకమైంది.

దుబాయ్: న్యూజిలాండ్ మహిళల జట్టు కొత్త చరిత్ర లిఖించింది. కలగా మిగిలిన ఐసీసీ ట్రోఫీని ఎట్టకేలకు నెరవేర్చుకుంది. ఆదివారం జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్ 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది. తొలుత న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 158/5 స్కోరు చేసింది. అమెలియా కెర్(38 బంతుల్లో 43, 4ఫోర్లు), బ్రూక్ హాలిడే(38), సుజి బేట్స్ (32) రాణించారు. మాల్బా(2/31)రెండు వికెట్లు తీయగా, కాకా, ట్రైయాన్, డికెర్ల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 126/9 స్కోరుకు పరిమితమైంది. అమెలియా కెర్ (3/24), రోసిమెరీ(3/25) మూడు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించారు. కెప్టెన్ లారా వోల్వార్డ్(33) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ఛేదనలో తొలుత దూకుడుగా ఆడిన దక్షిణాఫ్రికా..లారా నిష్క్రమణ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి మరోమారు తాము చోకర్స్ అని చేతల్లో చూపెట్టింది. అమెలియా కెర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' దక్కించుకుంది. 2009, 2010లో రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ ఎట్టకేలకు 14 ఏండ్ల తర్వాత తమ చిరకాల కలను సాకారం చేసుకుంది.

**కెర్ ఆల్‌రౌండ్ షో:**

అంచనాలు లేకుండా బరిలోకి దిగి న్యూజిలాండ్ అద్భుతం చేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్..సమిష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. 16 పరుగులకే జార్జియా(9) వికెట్ కోల్పోయిన కివీస్..బేట్స్, కెర్ బ్యాటింగ్‌తో గాడిలో పడింది. వీరిద్దరు సఫారీ బౌలింగ్ దాడిని సమర్థంగా నిలువరిస్తూ పరుగులు కొల్లగొట్టారు. రెండో వికెట్‌కు వీరిద్దరు కలిసి 37 పరుగులు జోడించారు. కెప్టెన్ డివైన్(6) నిరాశపరిచినా..బ్రూక్‌తో కలిసి కెర్ ఇన్నింగ్స్‌ను మళ్లీ చక్కదిద్దింది. సమయోచిత ఆటతీరుతో స్కోరుబోర్డుకు కీలక పరుగులు జతచేసింది. 14 పరుగుల తేడాతో వీరద్దరు ఔటైనా కివీస్ పోరాడే స్కోరు అందుకుంది.

**సంక్షిప్త స్కోర్లు**

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 158/5(కెర్ 43, బ్రూక్ 38, మాల్బా 2/31, డిక్లెర్క్ 1/17), దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 126/9(వోల్వార్డ్ 33, బ్రిట్స్ 17, కెర్ 3/24, రోసిమెరీ 3/25)

# ఫోర్ బ్రదర్స్ కోసమే ఫ్యూచర్‌సిటీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్ సిటీ అని చెప్పుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసి దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బొంగ్లూర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన అలయ్‌బలయ్ (దసరా సమ్మేళనం) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మా సిటీని రద్దు చేస్తే రైతుల నుంచి తీసుకున్న భూములు తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి ఫార్మాలో భూములు కోల్పోయిన 9 గ్రామాల్లో పర్యటించి రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలను ప్రజలకు విడమరిచి చెబుతామన్నారు. పండుగలన్నీ కల తప్పాయి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు చీరలు లేవని, దసరా పండుగ కళ తప్పిందని, వినాయక చవితి కూడా పండుగలా లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని చెప్పాడని, అయితే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాత్రం ఖరీఫ్‌కు పైసలు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బీఆర్‌ఎస్ అంటేనే భారత రైతు సమితి అని అభివర్ణించారు. చిట్టినాయుడు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడంతోనే సరిపోయిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సబితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పెట్టిన పోస్టుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ చేసినట్టు ఇచ్చిన ప్రకటనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన చిత్రాన్ని వాడిన రీతిలోనే రుణమాఫీ జరిగిన రైతుల లెక్క విషయంలోనూ ముఖ్యమంత్రి ఏఐ టెక్నిక్ వాడారంటూ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 40 లక్షల మంది రైతులు అనే సంఖ్య ఏఐ (ఎనుముల ఇంటెలిజెన్స్)తో రేవంత్‌రెడ్డి రూపొందించిందేనని ఎద్దేవా చేశారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆ అసోసియేషన్ ఆహ్వానించింది. నవంబర్ 9వ తేదీన మలేయాలోని కౌలాలంపూర్‌లో జరిగే ఈ ఉత్సవాలకు అక్కడి తెలంగాణవాసులు పెద్దఎత్తున హాజరవుతారని తెలిపింది. కేటీఆర్‌ను ఆయన నివాసంలో మలేయా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి, మాజీఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసింది.

# ఇదేమి రాజ్యం బాబూ?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేకపోతున్నారు. మహిళలు, బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకుపోతున్నారు. ఇదేమి రాజ్యం చంద్రుబాబూ? రోజూ ఏదోచోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు సర్వసాధారణమైపోయాయి. బద్వేలులో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి నిప్పు అంటించి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గం. బాధిత కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సిందిపోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. వైఎస్సార్‌సీపీ మీద కక్షకొద్దీ మా పథకాలను, కార్యక్రమాలను ఎత్తివేస్తూ రాష్ట్రం, ప్రజలమీద చంద్రబాబు కక్ష సాధిస్తున్నారు

ఇది అన్యాయం కాదా? వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలు, బాలికల భద్రతకు పూర్తి భరోసానిస్తూ తీసుకొచ్చిన విప్లవాత్మక 'దిశ' కార్యక్రమాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చడం దీనికి నిదర్శనం కాదా? తద్వారా మహిళల భద్రతను ప్రశ్నార్థకం చేసిన మాట వాస్తవం కాదా? 'దిశ' యాప్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, చేతిలో ఉన్న ఫోన్‌ను ఐదుసార్లు అటూ ఇటూ ఊపినా వెంటనే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, అక్కడ నుంచి దగ్గర్లో ఉన్న పోలీసులకు సమాచారం వెళ్తుంది. వెంటనే పోలీసులు వారికి ఫోన్ చేస్తారు. ఫోన్ ఎత్తకపోయినా లేదా ఆపదలో ఉన్నట్లు ఫోన్లో చెప్పినా ఘటనాస్థలానికి నిమిషాల్లో చేరుకుని రక్షణ కల్పించే పటిష్ట వ్యవస్థను మీరు (చంద్రబాబు) ఉద్దేశపూర్వకంగా నీరుగార్చలేదా? 'దిశ' ప్రారంభం నుంచి 31,607 మంది మహిళలు, బాలికలు రక్షణ పొందితే దాన్ని ఎందుకు దెబ్బతీశారు చంద్రబాబూ? 1.56 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకుని భరోసా పొందుతున్న 'దిశ'పై రాజకీయ కక్ష ఎందుకు? దిశ కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశాం. ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాం. 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలను 'దిశ' కార్యక్రమం కోసమే పోలీసులకు అందించి పెట్రోలింగ్‌ను పటిష్ట పరిచాం. 18 'దిశ' పోలీస్‌స్టేషన్లను నెలకొల్పి 18 క్రైమ్ మేనేజ్‌మెంట్ వాహనాలను సమకూర్చాం. వీటిని పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేశాం. మా హయాంలో శాంతి భద్రతలపై నేను నిర్వహించిన సమీక్షల్లో 'దిశ' కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. దీంతో పోలీసులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండేవారు. వీటన్నింటినీ నిర్వీర్యంచేసి ఏం సాధించాలనుకుంటున్నారు చంద్రబాబూ? ఇవాళ మీరు చేస్తున్నదల్లా మహిళల రక్షణ, సాధికారత కోసం అమలవుతున్న కార్యక్రమాలను, స్కీమ్‌లను ఎత్తివేయడం! ఇసుక, లిక్కర్ లాంటి స్కామ్‌లకు పాల్పడుతూ పేకాట క్లబ్బులు నిర్వహించడం! పోలీసు వ్యవస్థ కూడా అధికారపార్టీ అడుగులకు మడుగులొత్తుతూ ప్రతిపక్షంపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధింపులకు దిగడమే పనిగా పెట్టుకుంది. మహిళలు, బాలికలు, చిన్నారుల రక్షణ బాధ్యతలను విస్మరించింది.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హులను తేల్చనున్న యాప్

దానినే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు చొప్పున మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా 4.16 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటిదశలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది చివరలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టబోతున్నారు. దీనికి సంబంధించి దసరా ముందు రోజు ఇందిరమ్మ కమిటీ మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామ, పట్టణ స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ సభ్యులు ఇందిరమ్మ పథకానికి అర్హులను తేల్చటంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంది. ఇందులో ఈ కమిటీ సభ్యుల కంటే.. ఓ యాప్ మరింత క్రియాశీలంగా వ్యవహరించబోతోంది.





## నాగేంద్ర స్వామి ఆలయంలో ఐఏఎస్ ల ప్రత్యేక పూజలు

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 20) హుజురాబాద్. భక్తుల కొంగుబంగారంగా భావించే హుజురాబాద్ పట్టణ పరిధిలోని కొత్తపల్లిలోని నవగ్రహ సహిత శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో కరీంనగర్,అమరావతికి చెందిన ఐఏఎస్ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం మహిమల (విశిష్టత) గురించి తెలుసుకున్న ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఆలయాన్ని సందర్శించగా ఆలయ ప్రధాన పూజారి పందిళ్ళ భాస్కర్ శర్మ వారికి ప్రత్యేక పూర్ణకుంభ స్వాగతం పలికి నవగ్రహ పూజలు,దోష నివారణ పూజలు,పుట్ట పూజ, నవరసాభిషేకము,కుంకుమ పూజలు తదితర ప్రత్యేక పూజలు వారిచే చేయించారు.ఆలయ ప్రత్యేకతను తెలుసుకొని తామే వచ్చినట్లు ఈ సందర్భంగా ఐఏఎస్ లు వివరించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆలయ సమీపంలో కళ్యాణ మండపం కావాలని వారిని కోరగా సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేసి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.వారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు ఉన్నారు.



## తుంగతుర్తిలో కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

### బగ్గు మంటున్న రైతన్నలు

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 20 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు పై నిరసన వ్యక్తం చేస్తూ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలని బీఆర్ఎస్ తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.... మెయిన్ రోడ్ పై నిరసన కార్యక్రమాలు నిర్వహించి, నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి వానాకాలం పంటకోతకు వచ్చిన రైతుబందు వేయకపోవడం విడ్డురంగా ఉంది.రైతులను ఆదుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అని .కరెంటు కోతలు కుడా విపరీతంగా పెరిగిపోయి, కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కానీ అయోమయ పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టడుతున్నారు. సంవత్సరానికి 15000/-లు రైతుబందు ఇస్తా అని అబద్దపు ప్రచారంతో హామీలిచ్చి గద్దెనెక్కి రైతులను మోసంచేసిన రేవంత్ అసమర్ధ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలి.చేతగాని పరిపాలనతో సంక్షేమ పథకాలు అమలు చేయని ప్రభుత్వం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో.... గాజుల యాదగిరి, మనోజ్, కళ్యాణ్, శంకర్ లింగం, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు



## రైతు భరోసా ఖతం.. కాంగ్రెస్ పై భరోసా ఖతం

వెల్దండ,అక్టోబర్,21(జనసముద్రం న్యూస్)

ఎన్నికలకు ముందు 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది, కానీ ప్రస్తుతం చేతులు ఎత్తడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులకు భరోసా పోయిందని బిఆర్ఎస్ నాయకుడు చల్ల మధుసూదన్ రెడ్డి ధ్వజమెత్తారు,వెల్దండ మండల కేంద్రంలోని జాతీయ రహదారి పైన రైతు భరోసా ఎత్తివేత పై ఆదివారం ధర్నా నిర్వహించారు,ఈ సందర్భంగా చల్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకొని రైతు భరోసా కోసం ఎదురుచూస్తూ రైతులు అప్పులు చేసి ఆగమయ్యారని విమర్శించారు,అలాగే ఎన్నికల ముందు నుంచి ఇప్పటిదాకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారని కానీ వాటిలో ఒకటి కూడా అమలులోకి రావడం లేదని ఆరోపించారు,కాంగ్రెస్ ప్రభుత్వం పిచ్చి చేష్టల వల్ల గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింద న్నారు ,ప్రభుత్వం రైతు భరోసా ను తిరిగి ఇచ్చేదాకా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి,జంగిలి ప్రసాద్, జంగిలి ఆనంద్,మాజీ ఎంపిటిసి నిరంజన్,ప్రవీణు,బాలచెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

## 8 నెలలుగా రాఘవపూర్ మాజీ ఎంపిటిసి గౌరవ వేతనం రికవరీకి 3 నోటీసులు జారీ చేసి

### రికవరీలో చట్టపరమైన చర్యలు చేపట్టని విధుల దుర్వినియోగం చేసిన ఎంపీడీవో ఎం.రాజు, ఎంపీడీవో జి.శ్రీనివాస్ పై

### 3,23000 రూపాయల నోటీస్ ల రికవరి చెల్లించని మాజీ ఎంపిటిసి పై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు



జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 20 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పెద్దపల్లి జిల్లా, మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ గా ప్రభుత్వ ఆదాయం పొందుతూ ఎంపిటిసిగా కొనసాగిన కాలంలో రేషన్ డీలర్ తో పాటు ఎంపిటిసి పదవి ల రెండు రకాల ప్రభుత్వ వేతనాలతో లబ్ధి పొందుచూ ప్రభుత్వాన్ని, ప్రభుత్వా అధికారులను, ప్రజలను మోసం చేసిన తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ కు జీ.వో. ఎం.ఎస్.నెం.20 కన్స్యూమర్ ఎఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ (సి.ఎస్.1-సి సి ఎస్) డిపార్ట్మెంట్ తేదీ: 06.09.2018. రేషన్ డీలర్ నియమ నిబంధనల ప్రకారం అనర్హుడైన రాఘవపూర్ గ్రామ ఎంపీటీసీ , రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు రేషన్ డీలర్ లైసెన్స్ తొలగిస్తూ, చీటింగ్ కేసు నమోదు చేయాలని స.హ.చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ , ప్రెస్ రిపోర్టర్ తేదీ: 23 నవంబర్ 2023 రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఒకే రోజు రెండు వేరు వేరు ఫిర్యాదులు చేశారని కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) జే.అరుణశ్రీ ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి పెద్దపల్లి కి , జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సీఈఓ కి ఆర్సి. నెం.హెచ్ 6/40/2024-%ాదీం%., తేదీ:19-01-2024 లేఖను బదిలీ చేశారని అట్టి లేఖ పై విచారణ చేపట్టిన పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వారు పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో ఎం.రాజు ద్వారా విచారణ చేపించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి పెద్దపల్లి వారు ప్రత్యక్షంగా మరియు పెద్దపల్లి తహసిల్దార్ ద్వారా విచారణ చేపించారు. చివరగా రాఘవాపూర్ తోట శ్రీనివాస్ ఎంపీటీసీగా %డ% రేషన్ డీలర్ గా పని చేస్తున్నట్టు నిర్ధారించారు. ఎంపిటిసి గా పొందిన గౌరవ వేతనం నెలకు రూపాయలు 5000 చొప్పున తేదీ: 01-07-2019 నుండి 30-05-2021వరకు తాను తీసుకున్న రూపాయలు 1,15,000/- రూపాయలు అంతే కాకుండా తేదీ: 01-06-2021 నుండి 31-01-2024 వరకు నెలకు రూపాయలు 6500/- చొప్పున 2,08,000/- రూపాయలు మొత్తం కలిసి 3,23,000/- రూపాయలు ప్రభుత్వమునకు చెల్లించాలని పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో ఎం.రాజు మొదటి లేఖ సంఖ్య :ఎ/16/2024, తేదీ:02-02-2024 ,ను జారీ చేసి 226 రోజులు అవుతుంది. ఎంపీడీవో జి.శ్రీనివాస్ రెండవ లేఖ సంఖ్య : ఎ/16/2024, తేదీ:20-03-2024 ను జారీ చేసి 196 రోజులు అవుతుంది. అయినప్పటికీ మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ నుండి ఎలాంటి స్పందన రాలేదని మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లి నుండి జారీ చేసిన రెండు రికవరీ నోటీసుల ప్రకారం రాఘవపూర్ మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్ రికవరీ సొమ్ము చెల్లించడం లేదని , పెద్దపల్లి ఎంపీడీవో జి.శ్రీనివాస్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సీఈవో కె.నరేందర్ ఈ రికవరీలో విధుల దుర్వినియోగం చేశారని తగు చర్యలకై బొబ్బిలి సత్యనారాయణ తేదీ: 8 జూలై 2024 రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ని ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ ఎంపీడీవో జి.శ్రీనివాస్ మూడవ నోటీస్ లేఖ సంఖ్య : ఎ/16/2024, తేదీ:18-07-2024 ను జారీ చేసి 89 రోజులు అవుతుంది. అట్టి లేఖలో ఇట్టి సొమ్ము త్వరగా చెల్లించాలని ఆదేశిస్తూ, చెల్లించని యెడల తోట శ్రీనివాస్ పై తగు చర్యలు తీసుకొనుటకు శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తామని 3 వ నోటీసును జారీ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లి ద్వారా మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ కు 3 నోటీసులు రికవరీ కొరకు జారీ చేసి 8 నెలలు గడిచినప్పటికీ నేటివరకు కూడా రికవరీ చేయలేకపోయారు. ఈ రికవరీ నోటీసులు జారీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.శ్రీనివాస్ రికవరీలో పూర్తిగా ఉద్దేశ్య పూర్వకముగా నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తూ వారి విధుల దుర్వినియోగం చేస్తూ మాజీ ఎంపీటీసీ అయిన తోట శ్రీనివాస్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పరోక్షంగా సహకరిస్తూ, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేయడం లో సహకరిస్తున్నారు. మొదటి నోటీసు జారీ చేసి బదిలీ పై ( ప్రస్తుతం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వెంకటాపూర్ మండల్ ములుగు (పిన్ జిల్లాలో పనిచేస్తున్నారు)వెళ్లిపోయిన ఎంపీడీవో ఎం.రాజు పై , ప్రస్తుతం పెద్దపల్లి ఎంపీడీవో గా ఉన్న జి.శ్రీనివాస్ జారీ చేసిన నోటీసులకు రికవరీ రూపాయలు 3,23,000/- నేటికీ చెల్లించకుండా ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వాన్ని నమ్మించి మోసంతో రెండు రకాల ప్రభుత్వ ఆదాయాలను తీసుకొని, ప్రభుత్వ నోటీసులను ధిక్కరిస్తూ ప్రభుత్వ ఖజానాకు నష్టం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశిస్తే చర్యలు తీసుకుంటాం బసంత్ నగర్ ఎస్సై ఆర్.స్వామి రాఘవపూర్ మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ పై, తోట శ్రీనివాస్ నుండి ఎంపీడీవోలు అట్టి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయకపోగా, ఉద్దేశ్యపూర్వకంగా అలసత్వం వహిస్తున్న అధికారుల పైన కూడా చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని ప్రభుత్వానికీ, ప్రజలకి న్యాయం చేయాలని బొబ్బిలి సత్యనారాయణ తేదీ :18 అక్టోబర్ 2024 శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.స్వామి ని ప్రత్యక్షంగా కలిసి విధుల దుర్వినియోగం చేసిన పెద్దపల్లి ఎంపీడీవోల పై , రికవరీ చెల్లించని రాఘవపూర్ మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇస్తే బసంత్ నగర్ ఎస్సై ఆర్.స్వామి ఫిర్యాదును నిరాకరించి తీసుకోలేదు. ఇట్టి ఫిర్యాదును తీసుకోవాలంటే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అట్టి అధికారులపై చర్యలకు ఆదేశాలిస్తేనే ఫిర్యాదును తీసుకుంటామని బసంత్ నగర్ ఎస్సై ఆర్.స్వామి తెలిపారు. అంతటితో బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు , చట్టాలను ప్రభుత్వ జీవోలను, నియమ నిబంధనలను అతిక్రమించకూడదని అధికారులను, ప్రజలను మోసం చేయకూడదు అట్టి వారిపై చర్యలు ఉండాలనే ఉద్దేశంతో బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదిస్తే తన ఫిర్యాదును ఎస్సై నిరాకరించారని మళ్ళీ తన ఫిర్యాదును తేదీ:18 అక్టోబర్ 2024 రోజున రిజిస్టర్ పోస్టు ద్వారా బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కు పంపించానని ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి తుమ్మల ప్రకటనపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆగ్రహం

**రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్ గద్దె దిగాలి**

**రైతులతో పెట్టుకుంటే కాంగ్రెస్ మాడి మసైపోతుంది**

**రుణమాఫీ మోసం.. రైతు భరోసా బోగస్**

**మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తిరగబడాలి**

**అబద్ధపు హామీతో దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాల్సిందే**

**కాంగ్రెస్ గెలిస్తే రైతు బంద్ చేస్తారన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలు నేడు నిజమయ్యాయి**

**తక్షణమే రైతుల ఖాతాలలో రైతు భరోసా వేయాల్సిందే**

**హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ ఎంతమందికి వచ్చిందో అవగాహన లేని మంత్రి**

**ఊక దంపుడు ముచ్చట్లు.. ఆచరణకు అమలు కాని హామీలు తప్ప మంత్రి పొన్నం చేసింది ఏమీ లేదు**

**హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నిరసన ప్రదర్శన**





జనసముద్రం న్యూస్ హుస్నాబాద్,అక్టోబర్20: రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే గద్దె దిగాలని,ఇచ్చిన హామీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. రైతు భరోసాప్రస్తుత ఖరీఫ్ కు ఇవ్వడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనకు నిరసనగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దివాళా తీసినట్లు రుజువైందని దుయ్యబట్టారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్ 9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం రూ.30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.క్యాబినేట్లో రూ. 27వేల కోట్లు మంజూరు చేస్తున్నట్లు తీర్మానించి, తీరారచూస్తే కేవలం రూ.17వేల కోట్లు ఇచ్చి రైతులను దగా చేశారని ఘాటుగా విమర్శించారు.డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా క్రింద యాసంగిలో ఒక్క ఎకరానికి రూ.7500 వాన కాలానికి రూ.7500 చొప్పున సీజన్కు 9000ల కోట్లు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారని అన్నారు.సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం రైతులను నట్టేట ముంచడమేనన్నారు.కౌలు రైతులకు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇవ్వనందుకు ముక్కునేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చి జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆసరా ఫించన్, కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం, మహిళలకు రూ.2500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమేనని విమర్శించారు.వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని గుర్తు చేశారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని ఆరోపించారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని మండిపడ్డారు.రేపు,మాపు అంటూనెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు.మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు.సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. ఎద్దు ఏడ్చినా ఏవుసం,రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదని జోస్యం చెప్పారు.రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారని ఆరోపించారు.కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ.15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ అని ప్రశ్నించారు. మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా అని మండిపడ్డారు. పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారని దుయ్యబట్టారు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదన్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసా లోనూ దగా చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని..రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభత్వాన్ని వదిలేది లేదన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక లబోదిబో మంటున్న సరైన సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక తీవ్ర ఇబ్బందులు పాలవుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వరి ధాన్యానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా కనీసం మద్దతు ధర పెంచి ఇస్తామని చెప్పిన విధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్ర మంత్రి అయినటువంటి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గానికి వచ్చి ఊక దంపుడు ముచ్చట్లు మాట్లాడి, ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి వెళుతున్నాడే తప్ప హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎంతమందికి రైతు రుణమాఫీ అయింది ఎంతమందికి రైతు భరోసా వచ్చిందో తెలియని దుస్థితి దాపరించిందని ఎద్దేవా చేశారు. రైతులతో చెలగట మాడితే కాంగ్రెస్ ప్రభుత్వం మాడి మసైపోతుందన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి నీళ్లు రావలసినటు వంటి అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతాంగానికి విశే షంగా మేలు చేయడంతో పాటు ఎన్నో రైతు అనుకూల కార్యక్రమాలు చేయడం జరిగింద న్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో సుమారు 450 కి పైగా చెరువులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రైతు బంధు ద్వారా రైతుకు సహాయం అందించి మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి కాళేశ్వరం జనాలతో ప్రాజెక్టులోకి నీరు వచ్చేట్లు చొరవ చూపిం చడం వల్ల వరద కాలువలోకి నీరు విడుదల చేయించడం వల్ల గత పది సంవత్సరాలు రైతుల బ్రహ్మాండమైనటువంటి పంటలను పండించి ఆనందంతో ఉన్నారని చెప్పారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కండ్లలో కన్నీళ్లు తీసుకువచ్చే పరిస్థితి వచ్చింది అన్నారు. రైతులకు రైతు భరోసా అందించడంతోపాటు వారు పండించిన పంటకు మద్దతు ధరను ఇచ్చే దానికంటే అదనంగా ఇవ్వాలని రైతు భీమా కల్పించాలని విద్యార్థులకు పెండింగ్స్ స్కాలర్షిప్ లను ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయాలని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల్లో తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు రైతు సంఘాల నాయకులు రైతులు అభిమానులు పాల్గొన్నారు.

## ఆదివాసి బిడ్డకు అరుదైన సన్మానం



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 20 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జన్నారం మండలంలోని మారుమూల గ్రామమైన అల్లి నగర్ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రైసీడం శ్రీహరి స్కూల్ అసిస్టెంట్ గా ఎన్నికైనందుకు గాను(డీ ఎస్ సి) జన్నారం మండలంలోని అన్ని అనుబంధ సంస్థలు మరియు ఆదివాసీల ఉపాధ్యాయులు కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంరం పవన్, పుసం సోనేరావు, ఉండాస,బాదుర్ షా, రైసిడం కాలి, ఉర్వేత ధర్ము, అడాయి హనుమంతరావు, ఆత్రం నర్సింగరావు, ఆత్రం హనుమంతరావు మాడావి నాణేశ్వర్, తొడసం గంగు, మడవి నాగార్జున, కుర్సింగా శ్రీనివాస్,కనక ధర్షరావు, మార్సుకోల వసంత్



# వర్గీకరణ పేరుతో బూటకపు రాజకీయం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 20

వర్గీకరణ ముసుగులో వర్గీకరణ ఎత్తి వేయలేకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటాపోటీగా ఏబిసిడి వర్గీకరణ చేస్తాం అంటూ ప్రకటించడం అంటే ఎత్తివేయడానికి పావులు కలపడమే రిజర్వేషన్ ఎత్తివేసి దళితులను రాజ్యాంగం కు సంపదకు దూరం చేయడమే రాజకీయ లక్ష్యంగా సుప్రీంకోర్టు తీర్పును తప్పుదారి పట్టించిన పాలకవర్గాలు మాల మాల ఉప కులాలు, ఉద్యమాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి ఈ విషయంపై మాల మాల ఉప కులాలు ఐకమత్యంతో పోరాడి హక్కుల పోరాటాలలో ముందుండి జాతి సమాఖ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం సర్వేల పేరిట త్వరగా చేయకుండా నిజమైన జనగణన చేసి దానీ తరువాత ఎవరి హక్కు ఏంటో పంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముల్కల ప్రభాకర్ జునుగూరి మల్లయ్య దుర్గం నందయ్య మునేసుల జితేందర్ ఆర్ల రమేష్ హక్కు వత్తుల దేవయ్య బోర్లకుంట ప్రభుదాస్ చిట్టిమల్లు భరత్ కుమార్ జాడి గంగాధర్ రత్నం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిదులు మంజూరు

**- నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పనుల కోసం రూ77.20 కోట్ల నిధులు మంజూరు**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్20: కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిదులు మంజూరు పై రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి బహుజన ఉద్యమ నాయకులు పోన్నం ప్రభాకర్ కు యూత్ కాంగ్రెస్ నాయకులు సాహు శనిగరపు,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు దశాబ్దాల కాలంగా హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్లి రోడ్డు సరిగ్గా లేనందున అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కరోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో నిధుల కేటాయింపు కోసం రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి బహుజన ఉద్యమ నాయకులు పోన్నం ప్రభాకర్ కృషితో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళేందుకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పనుల కోసం రూ77.20 కోట్ల నిధులు మంజూరు చేయించి ప్రయాణికులు ప్రజల కష్టాలు తీర్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ తరపున హుస్నాబాద్ ప్రాంత ప్రజల పక్షాన, యూత్ కాంగ్రెస్ నాయకులు సాహు శనిగరపు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...



# ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజు

జన సముద్రం న్యూస్ చిన శంకరంపేట్ మండలం మెదక్ జిల్లాఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే.. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ గారి పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఆదివారం చిన్న శంకరం పేట మండల కేంద్రంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా చేశారు.ఆయన మాట్లాడుతూ రైతు బంధు డబ్బులు వెంటనే రైతు ల అకౌంట్ లలో జమచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు మండల నాయకులు యువకులు పాల్గొన్నారు




# రాయల్ సీడ్స్ ఆధ్వర్యంలో రణధీర్ హైబ్రిడ్ పత్తి రకం పై రైతులకు అవగాహన సదస్సు.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం ప్రతినిధి :- కథనం 20 అక్టోబర్ 24.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంగం మండలం పరిధిలో నర్సాపూర్ గ్రామంలో మైకోటి మల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ఉదయం రాయల్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రణధీర్ హైబ్రిడ్ పత్తిరకంపై పంటపొలం లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, లావుపాటి పెద్ద పెద్ద ప్రతి కాయలు, మంచి నాణ్యత కలిగిన అత్యధిక దిగుబడి, గులాబీ మచ్చల పురుగు శనిగ పచ్చ మరియు మరియు దూది అత్యధిక పింజ పొడవు వలన మార్కెట్ లో అధిక ధర రైతులకు అధిక దిగుబడి రావడంతో రైతులు, హర్షం వ్యక్తం చేస్తూ. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాయల్ సీడ్స్ యాజమాన్యం భీమ్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు రాజేష్, నరేష్, రవీందర్, రెడ్డి, యాదయ్య, రాయల సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్, విజయ్ కుమార్ పాటిల్, డీలర్స్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వానాకాలంలో రైతులకు రావాల్సిన రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

**రైతులు నష్టపోకుండా తక్షణమే రైతుబంధు నిధులను విడుదల చేయాలి**

**రైతులను ఆదుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**తక్షణమే ప్రభుత్వం రైతులని అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**రైతు భరోసా అమలు చేసే వరకు రైతులకు అండగా టీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది**



మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ వానాకాలం రైతుబంధు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగు లింగ యాదవ్ సీనియర్ నాయకులు సుంకరజయ్ కుమార్ మునగాల మండలం కేంద్రంలో నిరసన కార్యక్రమం వానాకాలంలో రైతులకు రావాల్సిన రైతుబంధు నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. రైతుల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం ప్రాధాన్యతగా వ్యవహరించాల్సిన సమయంలో, ఈ నిర్లక్ష్యంపై నేడు రైతులు మునగాల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు రైతులు నష్టపోకుండా తక్షణమే రైతుబంధు నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . వానాకాలం సాగు సీజన్ మొదల నుండి అకౌంట్లో డబ్బులు వేస్తామని రైతులు నమ్మించి, మాయమాటలతో వానాకాలం సీజన్ అయిపోయేంత వరకు కాలయాపన చేస్తూ నిన్న వ్యవసాయ శాఖ మంత్రి గారు ఈ వానాకాలం సీజన్ కు రైతుబంధు లేదని చావు కబురు చల్లగా చెప్పారు వానాకాలం సీజన్ అయిపోయినా కూడా నిధుల విడుదలలో జాప్యం జరగటం వలన , రైతులు అవసరమైన పెట్టుబడులను సమకూర్చు కోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కూలీలకు చెల్లింపులు చేయడం, ఎరువులు, విత్తనాలు వంటి కీలక పరికరాలను కొనుగోలు చేయడం వంటి అవసరాలు నిలిచిపోయాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమ పార్టీ అయినటువంటి బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి రైతాంగ ఉద్యమాలు మరింత ఉదృతం చేసి ఈ యొక్క ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే వరకు రాష్ట్ర మొత్తం ఇంకా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు టిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో 11 విడుదలగా కరోనా కష్ట కాలంలో కూడా రైతుబంధు ఇచ్చిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని కొనియాడారు రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని, లేదంటే రైతులు పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే కాకుండా, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ నిర్ణయం తీసుకుంటారని వారు హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మునగాల మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ సింగల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ వల్లపురెడ్డి రామిరెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట రెడ్డి ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి వివిధ హోదాలో సీనియర్ నాయకులు రైతులు పాల్గొన్నారు ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**రిటైర్మెంట్ కార్మికుల సంగం రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య ఎండి కి విన్నపం**



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజురాబాద్ గవర్నమెంట్ హైస్కూ లు గ్రౌండ్లో రిటైర్మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు ఆర్. చారి అధ్యక్షతన సమావేశ నిర్మించడం జరిగింది ఈ సమావేశంలో. కార్మికులకు రావలసిన ఈపీఎస్ 95 అయ్యర్ పింఛన్ డబ్బులు కట్టి ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు మంజూరు కాలేదని ఆవేదన వెలిబుచ్చారు. పిఎఫ్ ఆఫీసులో అయ్యర్ పింఛన్ డిమాండ్ నోటీసులు కార్మికులకు ఇంతవరకు అందలేదని రిటైర్మెంట్ కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రిటైర్మెంట్ అయిన కార్మికులకు 35 సంవత్సరాలు ఆర్టీసీకి సేవ చేసి రిటైర్మెంట్ అయిన కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వడంలేదని నెలలు గడుస్తున్నా కార్మికులు ఎదురుచూపులు తప్ప డబ్బులు రావడం లేదని కార్మికుల ఆందోళన చెందుతున్నారని ప్రకటన విడుదల చేశారు. రిటైర్మెంట్ అయిన కార్మికులకు ఎలాంటి పింఛన్ లేదని వారికి తెల్ల కార్డులు మంజూరు చేయాలని. ఆసరా పింఛన్ కూడా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అయ్యర్ పింఛన్ కార్మికుల బతుకుదెరువు కోసం కనీసం 10,000 అన్న పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలో డిపో ఉన్న రిటైర్మెంట్ కార్మికులకు రిటైర్మెంట్ భవనం నిర్మించుకోవడానికి జిల్లా కలెక్టర్ హుజురాబాద్ మునిసిపల్ స్థలం కేటాయించాలని సమావేశం నిర్మించుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని అన్ని సంఘాల కు స్థలం కేటాయించినట్టు ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మికులకు కూడా స్థలం కేటాయించాలని కోరుకుంటున్నాం.ఈ సమావేశం లో సంఘం ప్రధాన కార్యదర్శి టి. సంపత్ కుమార్, కోశాధికారి పండరి,కార్మిక సంఘం నాయకులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, గూడూరు మల్లారెడ్డి ,ఇవి ఆర్ నరసయ్య, తదితర రిటైర్మెంట్ కార్మికులు పాల్గొన్నారు.

# సామాజిక ఇంజనీర్ ‘డా. భాను ప్రసాద్’

**- వైద్యసేవలతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్న డాక్టర్**

**- కష్టసమయాల్లో అండగా నిలుస్తూ... యువతకు స్ఫూర్తినిస్తూ ముందుకు**




“భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో ‘అంబేద్కర్ ఆసుపత్రి’ని ఏర్పాటు చేసి ఎంతో మంది పేద, ఆదివాసీ గిరిజనులకు వైద్య సేవలందిస్తూ... సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు. ఆయన... మరోపక్క ప్రజలకు మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకువస్తున్నారు... ఏజన్సీలో ఉన్నత విద్యనభ్యసించాలనుకునే పేద యువతను సైతం ప్రోత్సహిస్తూ వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మనం ఎదిగామంటే మనం ఒక్కరం బాగుపడ్డామన్నది కాదు... మనతో పాటు నలుగురిని వృద్ధిలోకి తీసుకువచ్చామనే విధంగా ముందుకు సాగుతున్న హేదువాది, సామాజిక వేత్త ప్రముఖ వైద్యులు డా. భాను ప్రసాద్ గురించి ‘జన సముద్రం న్యూస్’ ప్రత్యేక కథనం”.


జన సముద్రం న్యూస్, అక్టోబర్ 20 (భద్రాచలం): ఏజన్సీలోని భద్రాచలం కేంద్రంగా ‘డా. అంబేద్కర్ ఆసుపత్రి’ సంయుక్త వైద్యశాలను ఏర్పాటు చేసి ఆదివాసీ గిరిజనులు, పేద ప్రజలకు కొండెక్కిన కార్పోరేట్ వైద్యాన్ని కిందకి దించి పేద ప్రజలకు చేరువ చేస్తున్నారు ‘డా. భాను ప్రసాద్. మరోపక్క ప్రజల్లో మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకువస్తు న్నారు. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో ఉచితంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు అందజేస్తున్నారు. ఆదివాసీ గిరిజనులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. వయస్సు శరీరానికే కానీ, మనసుకు కాదు అనే విధ:గా రోజు రోజుకు నవ యువకుడిలా తన సేవా కార్యక్రమాలను విస్తరిస్తూ ముందుకు సాగుతున్నారు డా. భాను ప్రసాద్. సాయమని ఎవరు వచ్చినా కాదనకుండా తన వంతుగా అండగా నిలుస్తారని ఆయన ద్వారా సాయం పొందిన పలువురు చెప్పడం విశేషం. వైద్యంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మూఢ నమ్మకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సమాజాన్ని బాగు చేసే సామాజిక ఇంజనీర్ గా ముందుకు సాగుతున్నారు డా. భాను ప్రసాద్. ఏజన్సీలోని భద్రాచలం కేంద్రంగా ‘అంబేద్కర్ ఆసుపత్రి’ ఏర్పాటు చేసి ఆదివాసీ గిరిజనులు, పేదల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తూ ఏజన్సీలో పేద ప్రజల ఆరాధ్య దేవుడిగా నిలుస్తున్న డా. భాను ప్రసాద్ మున్ముందు ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని వైద్య సేవలందించాలని ఆయన వద్ద వైద్యం పొందిన పలువురు, ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# దర్జాగా రోడ్డు కబ్జా..

**- సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం**

**- రోడ్డుపైనే సెప్టిక్ ట్యాంక్, సంపు నిర్మాణం..**

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 20 :దర్జాగా ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంతో పాటు నల్ల నీటి సంపును నిర్మించాడు. అసలే రోడ్డు ఇరుకుగా ఉందని అంటే సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం చేసి రోడ్డుపైనే సెప్టిక్ ట్యాంక్ ,నల్ల సంపు నిర్మించడంపై కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని మామిడ్ల వాడ లోని ఉర్దూ భవన్ పాఠశాల సమీపంలోని ముద్రకోల రాజేశ్వరి అనే మహిళ సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టింది. సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు మామూళ్ళకు కక్కుర్తి పడి



పట్టించుకోలేదని వారు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రోడ్డుపైనే సెప్టిక్ ట్యాంక్, నల్ల సంపును నిర్మించింది. ఆమె ఇల్లు మూలమలుపు పైనే ఉండడంతోపాటు రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారు. దీనిపై గత కొద్ది రోజులుగా స్థానిక నాయకులకు కాలనీవాసులు ఫిర్యాదు చేస్తే కబ్జాదారులకి వత్తాసు పలుకు తున్నారు. దీంతో చేసేది ఏమీ లేక కాలనీ వాసులు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ వారు రోడ్డును కబ్జా చేసిన ముద్రకోల రాజేశ్వరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రోడ్డుపైనే సెప్టిక్ ట్యాంక్ ,నల్ల సంపు నిర్మించిన వారి వద్ద మామూలు తీసుకొని అధికారులు, స్థానిక నాయకులు మద్దతు పలకడంపై కాలనీవాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళ్ళ ముందు కనిపిస్తున్న కబ్జాను చూస్తూ కూడా అధికారులు కళ్ళున్న కబోదిలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే రోడ్డుపై నిర్మించిన సెప్టిక్ ట్యాంక్, నల్ల సంపును తొలగించాలని అలాగే ముద్ర కోల రాజేశ్వరి ఇంటి నిర్మాణాన్ని సెట్ బ్యాక్ చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల మున్సిపల్ కార్యాల యం ముందు ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



జన సముద్రం న్యూస్ అక్టోబర్ 20 కామారెడ్డి జిల్లా గాంధారి మండల గ్రామ శివారులో ఎస్సార్ దాబా సమీపంలో పద్మాజివాడి ఎక్స్ రోడ్ నుంచి బాన్స్ వాడ కి వెళ్తున్న వడ్ల లోడు కోసమై వెళ్తున్న TS29T6959 నెంబర్ గల లారీ దాని ముందు వెళుతున్న బైకు నెంబర్ AP25AK1673 ఢీకొట్టడం వల్ల బైక్ నడుపుతున్న నాగ్లూర్ గ్రామానికి చెందిన భాస్కర్(42 సం) రాములు అనే వ్యక్తి తలకు గాయం కావడంతో అక్కడికి అక్కడే చనిపోయినాడు. భార్య లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదాని ఎస్సై ఆంజనేయులు తెలిపారు



# దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్. 20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన పసులాది భాస్కర్ ముదిరాజ్ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నారగోని మహేష్ గౌడ్,ఎండి.అక్బర్,ముదిరాజ్ సంఘం నాయకులు రెడ్డబో యిన వెంకటేష్ ముదిరాజ్,బంటు నరసింహ ముదిరాజ్,పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్,ఎర్రోళ్ల వెంకటేష్ ముదిరాజ్,సోమ వెంకటేష్ ముదిరాజ్,సోమ గణేష్ ముదిరాజ్,కొలిచెలిమి రాము,ఆనబోయిన శంకరయ్య,ఆడపల్లి కైలాసం పాల్గొన్నారు.

# బోనకల్ లో నేడే మెగా రక్తదాన శిభిరం




బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 20:- మండలంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో నేడు ( సోమవారం) రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆర్గనైజర్ ఇరుగు నవీన్ కుమార్, సంస్థ సభ్యులు తగరం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బోనకల్ ప్రెస్ క్లబ్1 వన్ ల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు నవీన్ తెలిపారు. ఈ రక్తదాన శిభిరానికి ముఖ్య అతిధులుగా బోనకల్ ఎస్సై కే మధుబాబు పాల్గొంటున్నారని మండలంలోని వివిధ గ్రామాల యువత అధిక సంఖ్యలో రక్తదానంలో పాల్గొని మెగారక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయాలని నవీన్ కోరుచున్నారు.



# హుజురాబాద్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల నిరసన

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజురాబాద్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో మునుపటి పద్ధతుల్లోనే హోరెత్తిన హుజురాబాద్ నియోజకవర్గంలో, రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ, పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్, హుజురాబాద్ మండల కేంద్రాల్లో ఒక్కటే కేబీ నినాదాలు గుప్పించారు.



## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన మల్లగారి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన పసులాది భాస్కర్ ముదిరాజ్ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు బంటు నరసింహ ముదిరాజ్,పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్,గుండెగల శ్రీను ముదిరాజ్,కుశంగల లక్ష్మణ్ ముదిరాజ్,కీసర శంకరయ్య ముదిరాజ్,పశులాది ఉదయ్ కిరణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు వ్యక్తికి గాయాలు.

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 20 :- మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మదుపల్లి నాగేశ్వరరావు తన వ్యవసాయ భూమిలో కూలీలతో పత్తి తీయిస్తుండగా ఆదివారం కురిసిన అకాల వర్షానికి ఒక్కసారిగా మెరుపులతో సమీప ప్రాంతంలో పిడుగు పడింది. దీంతో నాగేశ్వరావు అక్కడికక్కడే కుప్పకూలి స్పృహ కోల్పోయాడు. వ్యవసాయ కూలీలు గ్రామస్తులకి సమాచారం ప్రధమ చికిత్స అందించి, ఆటోలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## బిఆర్ఎస్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

### సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో హోరెత్తిన బోనకల్ మండల కేంద్రం ఖమ్మం సెంటర్.

### రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 20:- ఆదివారం బోనకల్ మండల కేంద్రంలో రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బోనకల్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ... అధికారం కోసం రైతు భరోసా ఎకరానికి రూ 15,000 ఇస్తామని మాయ మాటలు చెప్పి తీరా గద్దెనెక్కక రైతు భరోసాను పక్కనబెట్టి రోజుకో మాట మాట్లడుతూ రైతులను రేవంత్ సర్కార్ మోసం చేస్తున్నరు. రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై ప్రభుత్వం పై నమ్మకం పోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమం లో బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మోదుగు నాగేశ్వరరావు, మండల నాయకులు కొనకంచి నాగరాజు, తన్నీరు పుల్లారావు, కోటపర్తి రామారావు, కంచర్ల బాబు, పార ప్రసాదు, బాల్ బోయిన కోటేశ్వరరావు (చంటి), యూత్ నాయకులు నజీర్, రేగల వీరయ్య, మరియు రైతు సంఘాల నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## - దొంతం చంద్రశేఖర్ రెడ్డి చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



అక్టోబర్ 20 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండల కేంద్రములో రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహ్నం చేసారు.రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలమైందని రైతులందరికీ రుణమాఫీ చేయాలని దొంతం చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఆశ చూపించి దాన్ని విస్మరించిందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లంకి చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,రైతు విభాగం అధ్యక్షులు మద్రు రామారావు,యస్టి సెల్ అధ్యక్షుడు రమావత్ కొండల్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు దండేటికార్ మోహన్,యం.డి ఖాలేద్,నల్ల శంకర్,సిమర్ల కృష్ణ యాదవ్,ఉప్పల యాదయ్య,తిరుమణి పాపయ్య,కాయితి బచ్చిరెడ్డి,రమావత్ మాంత్య నాయక్,వంకుడావత్ బాల్ సింగ్,రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి మండలం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





జనసముద్రంన్యూస్, అక్టోబర్ 20, పల్నాడు జిల్లా, కారంపూడి మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కారంపూడి మండలం వేపకం పల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు .అనంతరం పెద్ద కొదమగుండ్ల గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గాదెవారిపల్లె గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్ళు లాగా ముందుకు తీసుకు వెళ్తూ ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష హోదా లేని రాజకీయ నాయకులు, పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ఎన్ని విమర్శలు చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ పల్లెపండుగ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, తెలుగుదేశం, జనసేన,బీజేపి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లను తెచ్చి రైతులకు ప్రజలకు సాగు,త్రాగు నీరు అందించాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లను తెచ్చి ఈ ప్రాంత రైతాంగానికి,ప్రజలకు సాగు త్రాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం 11వ గ్రామ శాఖ మహాసభ సీనియర్ నాయకులు ఎదునూరి మల్లేశం,ముచ్చపతి బాలయ్య అధ్యక్షతన జి.ఎన్.పి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం పరిధిలోని గ్రామాలకు సాగునీరు లేక ఎడారిగా మారితే ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని బునాదిగాని కాలువ కోసం పోరాడి సాధించామని తెలియజేశారు .నేడు ఆ మూసీ నీళ్లు పాలకుల తప్పిదాల వల్ల కాలకూట విషముగా మారి ప్రజల బతుకులు ఆగమవుతు న్నాయని ఆవేదన వెలిబుచ్చారు.మూసీ మురికి నీరుతో పండిన పంట,కూరగాయలు,చాపలు,గడ్డి,కల్లు మొత్తం కూడా విషమంగా మారుతుందని అనేకమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారని దానితో ప్రజలు అనారోగ్యాలకు గురై అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు.అందుకనే మూసీ నీరుకు ప్రత్యామ్నాయంగా అనాజీపురం చెరువులోకి గోదావరి జలాలు అందించటానికి అవకాశం ఉందని నర్సింహ తెలియజేశారు.వడపర్తి కత్వ లోకి గోదావరి జలాలు తీసుకువచ్చి భువనగిరి పెద్ద చెరువు నింపి ఆ చెరువు ద్వారా అనాజిపురం చెరువులోకి గోదావరి జలాలు తేవడం ద్వారా అనాజిపురంతో పాటు అడ్డ గూడూరు మండలం ధర్మారం వరకు ఈ నీళ్లు ఇవ్వడంతో జిల్లాలోని ఐదారు మండలాలు సస్యశ్యామలంగా మారడానికి అవకాశం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని వీటి సాధన కోసం ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఇంకా ఈ మహాసభలో మండల పార్టీ కార్యదర్శి దయ్యాల నర్సింహ,మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ పాల్గొని మాట్లాడగా ఇంకా గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్,మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్,కొండపురం యాదగిరి,కడారి కృష్ణ,ఎండి షాబుద్దీన్,బొల్లెపల్లి స్వామి, వెంకటస్వామి, మొగిలిపాక సుధాకర్,ఎండి ముస్తఫా, ఎండి అఫ్జల్, రఫీక్,ఏదునూరు జమ్మయ్య పోషాలు ,గంగనబోయిన పాండు,గంగనబోయిన రాజు ,బిక్షపతి, కృష్ణ,పిట్టల శ్రీశైలం, కిషన్,ప్రవీణ్, గణేష్, క్రాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకులస్తులు... "రెడ్లు కే".. వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ యంత్రాంగం

### పోలీస్ యంత్రాంగాన్ని అడ్డపెట్టుకొని దళితుల భూములను దోచుకుంటే భూ కబ్జాదారులను వదిలే ప్రసక్తే లేదు

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హెచ్చరిక





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 21 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోచిట్వేలి మండలం దేమంచిపల్లి పంచాయతీ లో దళితుల భూములను రాజకీయ అండదండలతో అగ్రవర్ణాల వారు కబ్జా చేస్తూ దళితులను భయ ప్రాంతానికి గురిచేస్తూ ఉండగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూకబ్జాదారులను అడ్డుకోవడం జరిగినది ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూచిట్వేలి మండలం. దేవ మాచుపల్లి పంచాయతీ లో ఎస్సీ. ఎస్టీ. దళితులు గ్రామానికి సంబంధించినటువంటి దేవంచిపల్లి రెవెన్యూ సర్వే నెంబర్లు 652.653. రెండు నెంబర్లలో విస్తరణ 7 ఎకరాల 20 సెంట్లు భూమిని గత 1993లో ఎస్సీ ఎస్టీ ఈ రెండు గ్రామాలకు సంబంధించి ఇళ్ల స్థలాలకు గ్రామ వసతులకు పూర్తి 7 ఎకరాలు20 సెంట్లు భూమిని రెవెన్యూ వారు సర్వే చేసి ఈ రెండు గ్రామాలకు కేటాయించడం జరిగినది అన్నారు గత 28.04.2021 సంవత్సరంలో కూడాఆకేపాటి బాలచంద్రారెడ్డి. ఆయన సదరు భూమిని రాత్రి సమయంలో జెసిబి మిషన్లో పెట్టి చదును చేస్తూ ఉండగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అడ్డుకొని రెవెన్యూ యంత్రాంగాన్ని భూములకి పిలిపించి సర్వే చేయించిన తర్వాత సదరు భూమిని ఎస్సీ ఎస్టీ రెండు గ్రామాలకు ఇంటి స్థలాలకు గ్రామ వసతులు కేటాయించడం జరిగినది అని అన్నారు. ఈరోజు రెవెన్యూ అధికారులకు తెలియకుండా ఆదివారం సెలవు రోజు అని అదును చూసుకొని పోలీస్ బలగాలను భారీ ఎత్తున అక్కడే పెట్టుకొని భూకబ్జాదారుడు రెండు జెసిబి మిషన్లు ఒక డోజర్ మిషను పెట్టి సదును చేస్తూ ఉండగా గ్రామస్తులు వచ్చి అడ్డుకోగా వాళ్లను పోలీసులు భయ ప్రాంతానికి గురిచేసి భూమి మీది కాదు అగ్రవర్ణాల వారిది అని చెప్పడం అనేది ఎంతవరకు న్యాయమని అన్నారు. పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాదారులు భూములను కబ్జా చేస్తూ ఉంటే ఈ నియోజకవర్గంలో దళితులు పరిస్థితి ఏంటని అన్నారు అందువల్లనే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎర్రజెండా దళితులకు అండగా ఉండి దళితులు పక్షాన నిలబడే ఎక్కడ సమస్య ఉన్న అక్కడికే పోయి నిరుపేద అయినటువంటి వాళ్ల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు రైల్వే కోడూరు నియోజకవర్గ ఐదు మండలాల్లో నిరుపేద అయినటువంటి దళితుల భూములను అగ్రవర్ణాల వారు లాక్కుంటూ ఉన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలకు సిద్ధమవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రైల్వే కోడూరు నియోజకవర్గం తిప్పన ప్రసాద్. గ్రామస్తులు సిగమాల సుధాకర్. వి గంగాధర్. బి పెంచలయ్య. పి రమణ దాస్. సి యానాది. ఎస్ రమణమ్మ. ఎం మునమ్మ. ఎస్ రత్నమ్మ. జై దశరథ. పి రమణమ్మ. పి ప్రసన్న. ఎస్ పంజలమ్మ. రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి జన్మదిన వేడుకలు



## సోమవారం మడకశిరలో "ప్రజా దర్బార్" కార్యక్రమం,

మడకశిర ఇన్చార్జ్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 20, సోమవారం మడకశిరలో "ప్రజా దర్బార్"కు హాజరుకానున్న మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర రూరల్ మండలం మరియు మడకశిర నగర పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మడకశిర తహసీల్దారు కార్యాలయంలో సోమవారం అనగా 21 వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02. గంటల వరకూ మడకశిర శాసనసభ్యుడు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో "ప్రజా దర్బార్" ను ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. కావున మడకశిర మండల, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో వ్రాసుకుని అందులో అర్జీ దారుని ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబర్లను కచ్చితంగా వ్రాసుకుని వచ్చి తమ వినతులను ఇవ్వాలని కోరుతున్నాము.



## సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 20, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం లివింగ్ శాక్రి ఫైస్ సంస్థ బ్రోచర్లను అందజేస్తున్న సంస్థ డైరెక్టర్ మరియు కోశాధికారి. లివింగ్ కి సాక్రి ఫైస్ (ఎల్ఎస్ఎం) సంస్థ సిల్వర్ జూబ్లీ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కొయ్యలగూడెం కి చెందిన ఆసంస్థ డైరెక్టర్ ఎంఈ దేవసహాయం, ప్రేమ కుమారి దంపతులు పేర్కొన్నారు. శనివారం సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను, బ్రోచర్లను విడుదల చేసి పంపిణీ చేశారు. ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు ఐదు రోజులపాటు కృతజ్ఞతోత్సవాలు నిర్వహించనున్నట్లు 29వ తేదీ పొంగుటూరులోని మాటూరు ఫంక్షన్ హాలులో వెయ్యి మంది వృద్ధులకు, పేదలకు నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఐదు రోజులుకూడా మొక్కలు నాటే కార్యక్రమం, క్రీడ ఉత్సవాలు, బైబిల్ పరీక్షలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.ఇరవై ఐదు సంవత్సరాలు క్రితం కొయ్యలగూడెంలో స్వచ్ఛంద సంస్థగా ప్రారంభించబడిన ఎల్ఎస్ఎం ఏజెన్సీ మెట్ట ప్రాంతంలోని ప్రజల అభివృద్ధిలో కీలక భూమిక పోషించింది అన్నారు. పోలవరం, చింతలపూడి, గోపాలపురం, నియోజకవర్గాలతో పాటు తెలంగాణలోని కొన్ని నియోజకవర్గాలలో తమ సంస్థ గిరిజనుల అభివృద్ధికి కృషి చేసింద న్నారు. గ్రామీణ ప్రాంతాలలో వందకు పైగా తాగునీటి బోర్ల నిర్మాణం, కమ్యూనిటీ భవనా లను నిర్మించడం జరిగిందన్నారు. విశ్వాసులందరూ తమ వేడుకలలో భాగస్వాములు కావాలని దంపతులకు కోరారు.

## అధికారులకు పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 20 ,మంగళగిరి.



లంచం అనే పదం తనకు వినిపించొద్దని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. వైసిపి నుంచి పలువురు కీలక నేతలు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ....పంచాయతీరాజ్ శాఖలో పారదర్శ కత పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరిం చారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో లంచాలు,య రికమండేషన్స్ లేకుండా బదిలీలు చేశామని అన్నారు. లంచం తీసుకునేవాళ్లు పంచాయతీరాజ్ శాఖకు అవసరం లేదన్నారు.



## ఘనంగా టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి జన్మదిన వేడుకలు

**- రక్తదానం శిబిరం ఏర్పాటు చేస్తున్న కుర్నూతల టీడీపీ యువ నాయకులు కుడుమల శివారెడ్డి**

రాయచోటి, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 20

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు టిడిపి యువ నాయకులు మౌర్యరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రాయచోటి పట్టణంలోని మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం నందు భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తనమీద ప్రేమ ఆదరాభిమానాలతో నా జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు, ప్రజలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అనంతరం టిడిపి యువ నాయకులు మౌర్యారెడ్డి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేయడం జరిగింది.

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ**

**మౌర్య రెడ్డి తల్లి శ్రీలతమ్మ**

**మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి**

**మౌర్యరెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు**





రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 20:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకులు మౌర్యరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రాయచోటి పట్టణంలోని మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం నందు భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మౌర్యారెడ్డి మాట్లాడుతూ... తన జన్మదినం సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనమీద ప్రేమ ఆదరాభిమానాలతో నా జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు, ప్రజలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అనంతరం టిడిపి యువ నాయకులు మౌర్యారెడ్డి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేయడం జరిగింది.



## నిఖా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి –జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 20

రాయచోటి పట్టణం కేటీసీ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల కస్పా వాస్తవ్యులు షేక్ షామద్ భాషా కుమార్తె షేక్ జాకీర్ బాషా చెల్లెలు సమ్రీన్ షేక్ అర్సలాన్ సయ్యద్ గార్ల నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభినందనలు తెలియజేసిన చిరుమామిళ్ళ మధుబాబు

జనసముద్రంన్యూస్, అక్టోబర్20, పల్నాడు జిల్లా, మాచర్ల.

గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారైన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని కేంద్ర పార్టీ కార్యాలయంలో చిరుమామిళ్ళ మధుబాబు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనల తెలియజేశారు.





## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**- 21 మందికి రూ.24.45 లక్షల విలువ కలిగిన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి**

జనసముద్రంన్యూస్ అక్టోబర్20, పల్నాడు జిల్లా, కారంపూడి.

రాష్ట్రంలో వైద్య ఖర్చులు భరించలేక ఏ ఒక్కరూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకుంటున్నాడని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడి మండల కేంద్రంలో నియోజకవర్గం పరిధిలోని 21 మంది లబ్ధిదారులకు గాను రూ.22,44,589 విలువ కలిగిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ఆర్థిక కారణాలతో అనారోగ్యం బారిన పడ్డ ప్రజలు ఇబ్బందులు పడకూడదని వారికి ప్రభుత్వం నుండి తగినంత సహాయ సహకారాలు అందించటానికి కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీతోనే భరోసా : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్20, పల్నాడు జిల్లా, మాచర్ల. మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీ తోనే వారి జీవితాలకు భరోసా ఉంటుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల మండల పరిధిలోని అణుపు జలాశయంలో 10 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో చేప పిల్లలను విడుదల చేసి మత్స్య సంపదను పెంపొందించి మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకార సొసైటీలను బలోపేతం చేసేందుకు అనే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం హయాం లోనే మత్స్యకారులకు ఆధునిక బోట్లు, వలలు, ద్విచక్ర వాహనాలను సబ్సిడీపై అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మత్స్యకారులకు నివాస స్థలాలు ఇవ్వడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గృహాలు మం జూరు చేస్తుందన్నారు. ప్రతి ఒక్క మత్స్యకారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ సంఘం నాయకులు, సభ్యులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కొప్పుల వారి వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్20, పల్నాడు జిల్లా,మాచర్ల.



పట్టణంలోనిమాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయంలో కొప్పుల మహేష్ వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి,మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ,టీడీపీ నాయకులుయెనుముల కేశవరెడ్డి మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్దే లక్షంగా గ్రామలలో "పల్లె పండుగ" కార్యక్రమం

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 20 ( పామిడి రూరల్ ) పామిడి మండల పరధి నందు పల్లె పండుగ కార్యక్రమం, గజరాంపల్లి,కత్రిమల,కట్టకిందపల్లి నందు భూమిపూజ చేయడం జరిగినది. రూ.40 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వం అమలు చేసింది. గ్రామ అభివృద్ధి పనులకు వాడుకోవాలని టిడిపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది. మరియు టిడిపి నాయకులు పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, హనుమంత్ రెడ్డి, గోవిందు స్టోర్ డీలర్ మరియు తదితరులు హాజరయ్యారు.